నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 1 । జూలై । 2024 । పేజీలు : 8



## అందాలను వెదజల్లుతున్న బొగతా జలపాతం



2 లో



నేటి నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమలు

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూప కల్పన

బాధితులు అన్ లైన్‌లో ఫిర్యాదు చేసుకునే వెసులు బాటు

# అమల్లోకి కొత్త చట్టాలు

2 లో



## పరకాల నియోజకవర్గానికి ఒక గుర్తింపు వచ్చేలా సీఎం పర్యటన

యువత ఉపాధి అవకాశాలను పెంచేందుకు కొత్తగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు

స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు

భూ నిర్వాసితులకు 5 లక్షల చొప్పున వెచ్చించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

8 లో

## జిల్లాలోని అన్ని మండలాల్లో సోమవారం నుండి ప్రజావాణి

కలెక్టర్ రాహుల్ శర్మ



2 లో



బహిరంగ సవాల్ చేస్తున్న....

## గెలిచి ఏడు నెలలైనా ఒక్క రూపాయి నగరానికి తీసుక వచ్చారా

అజంజాహి మిల్లును కాంగ్రెస్ మూసి వేస్తే టిడిపి మెషీన్స్‌ను అమ్ముకుంది

కాలనీలు వరదల్లో మునుగుతుం టే75 కోట్లు నిధులు కేటాయించిన కేటీఆర్

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ఎమ్మెల్యేలు డ్రామాలు ఆపి స్మార్ట్ సిటి ఫండ్‌పై దృష్టి పెట్టాలి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

8 లో

## జిల్లాలోని అన్ని మండలాల్లో సోమవారం నుండి ప్రజావాణి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 30 మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఆయా మండలాలకు సంబంధించిన సమస్యలను సంబంధిత తహసిల్దార్ కు దరఖాస్తు రూపంలో అందజే యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి తహసిల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో దరఖాస్తు పరిష్కారం కానీ పక్షంలో మాత్రమే కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణికి రావాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూర భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను, కలెక్టరేట్ లో ప్రజావాణి ప్రారంభం అవుతుందని, అధికారులు నిర్దేశించిన సమయంలోగా ప్రజావాణికి హాజరు కావాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# అమల్లోకి కొత్త చట్టాలు

వరంగల్ లీగల్, జూన్ 30, మేజర్ న్యూస్ : నేటి నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి రానున్నాయి. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న చట్టాల స్థానంలో కొత్త వాటిని రూపొందించారు. కొత్త చట్టాలలో బాధితులు అన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే అవకాశం లభించనుంది. ఫిర్యాదు చేశాక మూడు రోజుల్లోగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంతకం చేయాలి. ప్రస్తుత కాలమా న పరిస్థితులను అనుగుణంగా మార్పులు చేర్పులతో రూపొందించగా న్యాయ సంబంధ విధానాలను సరళితరం చేయడంతో పాటు తీవ్ర మైన నేరాల్లో కఠిన మైన శిక్ష విధించేలా సెక్షన్లలో మార్పులు చేశారు. పిటీ కేసుల్లో నేరాలకు పాల్పడిన వారికి సమాజ శిక్ష విధించడం , నేరాల్లో డిజిటల్ సాక్ష్యాధారాలకు ప్రాధాన్యత, ఏ పోలీస్ స్టేషన్ లో నైనా ఫిర్యాదు కు అవకాశం కల్పించడమే కాక ఇంటి నుంచే అన్ లైన్ లో ఫిర్యాదు చేసేలా ఈ చట్టాల ద్వారా వెసులుబాటు లభించనుంది. న్యాయ వ్యవస్థ పై మరింత విశ్వాసం పెంపొందించడంతో పాటు కేసుల సత్వర పరిష్కారానికి నూతన చట్టాలు అవకాశం కల్పిస్తాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ మేరకు సోమవారం నుంచి కొత్త చట్టాలు అమల్లోకి రానుంది.

### నేటి నుండి అమల్లోకి...

నేటి నుంచి నూతన క్రిమినల్ చట్టాలు అమలులోకి రానున్నాయి. ఈ చట్టాల ద్వారా సత్వర న్యాయం అందే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న సీఆర్పీసీ ,ఐపీసీ ఎవిడెన్స్ యాక్ట్ చట్టా లను మార్చి బీఎన్ఎస్ఎస్, బీఎన్ఎస్, భారతీయ సాక్ష్య అధీనియం చట్టా లను అమలు చేయనున్నారు.

ఇందులో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) , ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయసాక్ష్య అధీనియం చట్టాలు రానున్నాయి. చట్టాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేసి భద్రమైన జీవితం , స్వేచ్ఛకు విఘాతం కలగకుండా రూపొందించారు. ఈ మేరకు నేర పరిశోధన లో పోలీసులకు అదనపు అధికారాలు లభించగా, బీఎన్ఎస్ఎస్ చట్టం ట్రయల్ ప్రాసెస్ ను క్రమబద్ధీకరిస్తుంది. అంతే కాకుండా న్యాయ స్థా నాలు నిర్థిష్ట కాల వ్యవధిలో కేసులు పరిష్కరించే వీలు కలుగుతుంది. కొత్త చట్టాల లో మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలి క వ్యాధులతో భాద పడుతున్న వారి తో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కు మించి వయస్సు వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సి న పని లేకుండా నివసిస్తున్న చోటు నుంచే పోలీసుల సాయం పొందొచ్చు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్ పరిధికి మినహాయింపు ఇస్తూ ఎక్కడ ఫిర్యాదు చేసినా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయొచ్చు. హేయమైన నేరాల్లో వీడియోగ్రఫీ తప్పని సరి దీని వల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. సమన్లను ఇక పై నేరుగా వెళ్లి ఇవ్వాల్సిన పని లేదు. అన్ లైన్‌లో పంపించవచ్చు. బాధితులలో పాటు నిందితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీ నకలును ఉచితంగా అందిస్తారు. పోలీస్ రిపోర్ట్ , చార్జిషీట్ స్టేట్ మెంట్లు ,ఇతర డాక్యుమెంట్ల ను రెండు వారాల్లో పొందవచ్చు.

# అందాలను వెదజల్లుతున్న బొగతా జలపాతం



వాజేడు జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని తెలంగాణ మినీ నయాగరాగా పిలవబడే బొగత జలపాతం తన అందాలతో పర్యటకులను మంత్రముగ్ధులను చేస్తుంది వర్షాకాలం కావడంతో ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు బొగత ఉప్పొంగి ప్రవహిస్తూ తెల్లని పాలపుంత వలె నురుగును వెదజల్లుతుంది .ఈ జలపాతాన్ని వీక్షించడానికి పిల్లాపాపలతో వచ్చిన పర్యాటకులు బొగత అందాన్ని చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ జలపాతాన్ని చూడడానికి దేశ విదేశాల నుంచి రావడం విశేషం. బొగత అందాలను తమ కెమెరాలు బంధించి ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ రైతు భరోసా




**- బిఆర్ఎస్ ప్రభుత్వంలో గుట్టలకు చెరువులకు రైతు బందు ఇచ్చారు**

**- ఐదు నుండి పది ఎకరాల చిన్న సన్నకారు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి**

**- పిఏసియాస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్**

ఆత్మకూరు జూన్ 30 సూర్య న్యూస్); తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ రైతు భరోసా అందుతుందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజి సిఎం కెసిఆర్ రైతుబంధు పథకం గుట్టలకు చెరువులకు ఇచ్చి దుర్వినియోగ పరచారాని ఆత్మకూరు పిఏసియాస్ చైర్మన్ ఎరుకొండ రవిందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మహా సభకు ముఖ్య అతిథులుగా డి సి ఓ నగేశ్వర్ రావు, నోడల్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ రెడ్డి హాజరై రైతు బందు పథకం పై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహా సభకు హాజరైన రైతులు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గుట్టలకు హైవే లకు రైతుబందు వేసి రాష్ట్రంలో ఉన్న దానికున్ని ఇంకా దానికినిగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చారు తప్ప సామాన్య ప్రజలకు, రైతులకు రైతు బందు పథకంతో ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బంధు పథకం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో పడేసారని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇకనైనా రైతుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి తెలుసుకొని రైతులు పండించే పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని 5 నుండి 10 ఎకరాల లోపు ఉన్న చిన్న సన్న కారు రైతులకు రైతుబందు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిసివో నాగేశ్వర్ రావు, నోడల్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ రెడ్డి, సిఓ ఓం ప్రకాష్ రెడ్డి,డైరెక్టర్ లు జైపాల్ రెడ్డి, దుగ్యాల శ్రీను, నత్తి సుధాకర్,వీర్ల వెంకటరమణ, కంచె సతీష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఎలుకుర్తి (హ)లోని అల్లం కిషన్ భార్య విజయ చనిపోయిన విషయం తెలుసుకోని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మాదాసి రాంబాబు, కందికొండ రాజ్ కుమార్, బొడిగె శోభన్ ,తిప్పారపు రవిందర్, చెరుకుపల్లి సాంబరెడ్డి ,గుడిపెల్లి ఇంద్రసేనా రెడ్డి ,అల్లం ఆదినారాయణ ,అయిలోని జేపాల్, గాదం కుమార స్వామి ,కంచి సాగర్, దూపటి వెంకటేష్, అల్లూరి అశోక్, బోయిని శ్రీను, బోయిని ముకేష్ ,తదీతరులు పాల్గొన్నారు.ః

## రైతుభరోసాపై సమీక్షా



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో రైతు భరోసా స్కీం సంబంధించి డిసీసీబి డైరెక్టర్,ప్యాక్స్ చైర్మెన్ దొంగల రమేష్ అధ్యక్షతన రైతులతో సమావేశం జరిగింది.సమావేశంలో రైతు భరోసా కి సంబంధించి రైతులు తమ యొక్క సలహా సూచనలు,అభిప్రాయాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.5 ఎకరాలు లోపు ఉన్న రైతులకే రైతు భరోసా ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వొద్దని రైతులు సూచించినట్లు దొంగల రమేష్ తెలిపారు.సమావేశానికి వరంగల్ జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి,గీసుగొండ మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ హరిప్రసాద్,డిసిఓ సీనియర్ ఇన్స్ట్రక్టర్ పెరుగు శ్రీనివాస్,మొగిలిచర్ల ఏఈవో అభిథ్ హుస్సేన్, ప్యాక్స్ మొగిలిచెర్ల పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## రాంబాబును పరామర్శించిన జి.ఎన్.ఆర్



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు తల్లి గట్టి కొప్పుల ఎల్లమ్మ ప్రమాదవశాత్తు మరణించింది.విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శిం చి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కార్యక్రమంలో కొమ్ముల కిషోర్,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల తోటే సాధ్యం



**తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెద్దల సారయ్య దంపతులను సన్మానించిన సాంబయ్య**

పరకాల, జూన్ 30, మేజర్ న్యూస్: జ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల తోటే సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య అన్నారు. ఆదివారం పరకాల ఎస్జె పంక్షన్ హాల్లో పిఎస్వి న్యూస్ ఛానల్ చైర్మన్, ఎండి పెండ్యాల సుమన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పెండ్యాల సారయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దొమ్మటి సాంబయ్య వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం దొమ్మటి సాంబయ్య మాట్లాడా రు. కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత జీవన్, మాజీ జెడ్పిటీసీ పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ లావణ్య రమేష్, మట్టేవాడ ఎస్త్ర పెండ్యాల కొమురయ్య శ్రీరాముల పైడి, సమ్మిరెడ్డి,జర్నలిస్ట్ రమేష్, కొడపాక భాస్కర్ , యుగేందర్ పెండల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

### విద్యా, వైద్యం, సాగు నీరు అందించడమే నా మెదటి ప్రాధాన్యత

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులకు పదవి విరమణ ఉండదు



రఘునాథపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రఘునాథపల్లి



మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎంపిటిసిల పదవి కాలం అయిపోయిందని ఎవరు బాధపడకండి, నిరుత్సాహ పడకండి అని అన్నారు. ప్రజల మధ్య ఉండే వాళ్ళు, ప్రజా సమస్యల గురించి ఆలోచించే వాళ్ళు తప్పకుండ మళ్ళీ ఎన్నికవుతారు. పని చేయాలనే రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది ఉండదని అన్నారు. దానికి ఉదాహరణ నేనే నని 15సంవత్సరాల తర్వాత మళ్ళీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. మంచి తనం, నీతి నిజాయితీలే మనల్ని మళ్ళీ గెలిపిస్తాయి. రఘునాథపల్లి మండలంలో తండాలు ఎక్కువగా ఉన్నాయి. తండాలన్నింటికి రోడ్లు మంజూరు చేసుకున్నాం అని తెలిపారు. నూతన గ్రామ పంచాయితీ లను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేద్దాం. మండలంలో అన్ని పంచాయితీ రాజ్, ఆర్అండ్ బీ రోడ్లన్నంటిలో ఇప్పటికే కొన్ని పూర్తి చేసుకున్నాం, మిగిలిన వాటిని తొందరలోనే పూర్తి చేసుకుందామని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని ప్రతీ గ్రామానికి సాగు నీరు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని, మండలంలోని మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నానని వివరించారు. కష్టాల్లో ఉన్న పేదవారికి అండగా ఉండి, నా పూర్తి సహకారాన్ని అందిస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు పని కోసం ఎవరు అధికారులకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, జడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ) వివిధ గ్రామాల ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్దన్నపేట.జూన్30(మేజర్ న్యూస్); వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో చెలుకపెల్లి బుచ్చమ్మ మరణించడంతో ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, ఉప్పరపల్లి గ్రామ నాయకులు నాంపల్లి యాదగిరి,రాజు, అనిల్, మధుకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కంతత్మకూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



### ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలి ఏకు శంకర్ మాదిగ

పరకాల రూరల్ జూన్ 30 మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకుఓరుగల్లు పోరాటాలకు పోరు గడ్డమీద జులై 7న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఆవిర్భావ 30వ, వసంతాల సంబరాలు, పురస్కరించుకొని మాదిగ మహాజన కవాతుకు సిద్ధమవుదాం చేయడంలో భాగంగా నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నడికుడ మండల ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా భాస్కర్ మాదిగ.ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగాఅధికార ప్రతినిధిగా అనిల్ మాదిగ.ఉపాధ్యక్షులుగా మంతిపూరి బాబు.కుమ్మరి శివాజీ. మాదిగఛప్రధాన కార్యదర్శిగా మేఘాల రాజు.మాదిగ కార్యదర్శిగా కన్నూరు అన్వేష్ మాదిగ. ప్రచార కార్యదర్శిగా చెరిపెల్లి సుధాకర్ మాదిగ .కోశాధికారిగా మేకల రమేష్ మాదిగ.గౌరవ సలహాదారుగా కుమ్మరి నరేష్ మాదిగ.బైరపాక భద్రయ్య మాదిగ.గూడూరు మొగిలి మాదిగ .కుమ్మరి నరేష్ మాదిగ .మేకల రంజిత్ మాదిగ.మేకల నాగరాజు మాదిగ .కార్యవర్గ సభ్యులుగా బుస ప్రవీణ్.మాదిగ.కుమ్మరి ప్రశాంత్ మాదిగ.బుస బిక్షపతి మాదిగ.బుసరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ సభ్యులుగా



ఎన్నుకోవడం జరిగింది చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సిద్ధాంతాల మేరకు నూతనంగా గెలుపొందిన వారు నడుచుకోవాలని ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుండి నుంచి అమల్లోకి కొత్తచట్టాలు



## జిల్లా ఎస్పికిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 30 మేజర్ న్యూస్ ,,: జూలై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు–2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన కార్యక్రమ ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నారు పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని ఎస్పి గుర్తు చేశారు.

ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇంచార్జీ డిఎస్పి నారాయణ నాయక్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్ ఐలు పోలిసు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కే బైగ్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపీఎస్



మహబూబాబాద్, రూరల్, జూన్ 30,మేజర్ న్యూస్ (సూర్య): పదవీకాలం ముగిసిన 38 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి ఆదివారం పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కే బేగ్ స్టేషన్ ఘన్పూర్ ఏఎస్ఐ నుండి ఎస్ఐ గా ప్రమోషన్ పొంది మహబూబాబాద్ జిల్లా కు వచ్చినారు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు.ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎస్పీ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పి.ఆర్.సి వెంటనే మంజూరు చేయాలి

**4 విడుతల కరువు భత్యం ప్రకటించాలి**

**గ్రాట్యూటీ 16 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలి**

**కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలి**

**గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, సెక్రెటరీ హనుమంత ప్రసాద్**



బయ్యారం జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో, జరిగిన తెలంగాణ విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల యూనియన్ సమావేశం ఆదివారం రాంప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా జాయింట్ సెక్రెటరీ వై హనుమంత ప్రసాద్, గౌరవ అధ్యక్షులు తిరుమల వెంకటరెడ్డి, మాట్లాడుతూ నాలులు విడతల కరువు భత్యం ప్రకటించాలని, అలాగే పి.ఆర్.సి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు విశ్రాంతి ఉద్యోగులకు కార్పొరేట్ హాస్పిటల్లో తరహా వైద్యం అందించాలని, గ్రాట్యూటీ 16 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని, కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ .వి ప్రసాద్ రావు, వై శ్రీనివాస్,ఎస్ సత్తి రెడ్డి, వి శ్రీనివాసరావు, కే కన్నయ్య, వి రమాదేవి, పి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విస్తృతంగా వాహనాల తనిఖీలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు

వెంకటాపురం నూగూరు జూన్ 30 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో పాలెం గ్రామ శివారులోపోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం ఎస్సై తిరుపతి రావు మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు.వాహనదారులు తప్పనిసరిగా దృవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



## వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



వెంకటాపురం నూగూరు జూన్ 30 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీ.ఆర్. కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని వాడ బలిజ కుల పెద్దలు,యువకులు కలసి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన డర్ర దామోదర్ నీ ఘనంగా సన్మానించారు ఆయనవి ఆర్ కె పురం గ్రామానికి చెందిన వారు కావడంతో ఎంతో ఆనందంగా వాడ బలిజ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు పట్టుసాల్వతో సత్కరించి స్వీట్లు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కుల పెద్దలు వాదం నరసింహారావు, సనుగొండ వెంకన్న, కొప్పుల మల్లయ్య, పోతురాజు, రాము, నాగేశ్వరరావు, మల్లికార్జున్, రమేష్, ప్రశాంత్, నాగేంద్రబాబు, కళ్యాణ్, జయరాం, నరసింహారావు, వేణు, దినేష్, సూర్యం, శేఖర్, సారయ్య, నరేష్, రవిచంద్రమూర్తి, ప్రసాద్, వినోద్ తదితర కులసంఘ నాయకులు పెద్దలు యూత్ పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో విలేకరి మృతి

### ఐజెయు రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కోదటి గోపాల కృష్ణ

### నర్సంపేట ఆర్సి ఇంచార్జిలు సత్యనారాయణ, అశోక్



ఖానాపూరం జూన్ 30,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలం లోని ఖానాపురం చెందిన మానేపల్లి శివ జనం సాక్షి విలేకరి ఆర్థిక ఇబ్బందులు పడలేక 28 తేదీ నాడు ఉదయం 8 గంటల సమయంలో పాఖల వేరు ఆయకట్టు రోడ్డు దగ్గర పురుగుల మందు తాగిననాని భార్య కు చరవాణిలో తెలపగా భార్య వారి మామ కు శివ వల్ల తండ్రి కి తెలుపగ వెంటనే వారు వెళ్లి శివ ను నర్సంపేట ప్రభుత్వం దావఖానకు తీసుకోని వెళ్లగా డాక్టర్ సీరియస్ గా ఉంది అని ఎంజిఎం దావఖనకు సిపర్సు చేయగా అక్కడ చికిత్స పొందుతూ 30తేదీ నాడు ఉదయం 3 గంటల ప్రాంతం లో మరణించినట్లు డాక్టర్ తెలిపారు. శివ విషయంలో ఎవరిమీద అనుమానం లేదు అని తండ్రి పోలీస్లకు తెలియజేసారు అని ఎస్ఐ రఘుపతి తెలిపారు. రాష్ట్ర ఐజెయు మెౌంబర్ కోదటి గోపాలకృష్ణ మాట్లాడుతూ శివ కుటుంబానికి ప్రభుత్వం నుండివచ్చే జర్నలిస్ట్ లకు అందె సాయసహకారం అందిచడానికి మావంతు కృషి చేస్తాను అన్నారు.మండలం విలేకరిలు శివ మృతుదేహవునికి పూల మాలలు వేసి నివాళులు అర్పిచారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం ఎంపీపీ ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట నర్సయ్య,మాజీ జడ్పిటీసీ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు నాయకులు ఛ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్



వర్ధన్నపేట.జూన్30(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదివారం రోజున వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సందర్శించారు అనంతరం ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, సిబ్బందికి వాటిని పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో అన్ని రికార్డులను పరిశీలించి, తగు సూచనలు చేసినారు. అలాగే వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ను సందర్శించి , వర్ధన్నపేట ఎస్సై , సిబ్బందికి ట్రాఫిక్ విషయంలో తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసిపి నరసయ్య, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట జూన్ 30 (సూర్య మేజర్ న్యూస్): ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనీలో ఫ్రెండ్స్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు బారపాక నవీన్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా మదాసి ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా చాతాల్ల గణేష్,చాతాల్ల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మకంటి సాగర్, కార్యదర్శిగా జంగిలి భరత్, కోశాధికారిగా ఆకులపెల్లి నరేష్, గౌరవ అధ్యక్షులుగా బర్ల దేవదాసు, కార్యవర్గ సభ్యులుగాసాధు శివ,అందె ప్రవీణ్,సాధు అనిల్, జంగిలి దిలీప్,జంగిలి కేశవ,జంగిలి పవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి సమ్మయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, సాధు రాజు, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, సింగిరెడ్డి అనిల్ మందుల సాగర్, బారపాక నవీన్, సుదర్శన్, ఆకులపెల్లి అజయ్, సురేష్, ప్రశాంత్, అజయ్, మహేష్, భాస్కర్, సతీష్, రాజు తదతరులు పాల్గొన్నారు.


## ట్రాక్టర్ డ్రైవర్ పై బంకు యజమాని దాడి

### చేతి ఉంగరం తాకడంతో కంటి క్రింది భాగానికి తీవ్ర గాయం

రఘునాథపల్లి జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య:-మండల కేంద్రంలోని జనగామ దారి లో ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంక్ లో డీజిల్ కొరకు వచ్చిన ట్రాక్టర్ డ్రైవర్ గండికోట రాజశేఖర్ ట్రాక్టర్లో 470 రూపాయల డీజిల్ పోయించుకుని 500 రూపాయల నోటు ఇచ్చాడు. ట్రాక్టర్ డ్రైవర్ తిరిగి 30 రూపాయలు ఇవ్వమనగా చిల్లర లేదని 500 నోటు చెల్లదని చెప్పాడు ఈ క్రమంలో ఇరువురి మధ్య మాట మాట పెరగగా బంకు యజమాని ట్రాక్టర్ పైకెక్కి డ్రైవర్ పై పిడుగులు గుద్దాడు. ఈ క్రమంలో బంకు యజమాని చేతికి ఉన్న ఉంగరం తాకి ట్రాక్టర్ డ్రైవర్ కంటి క్రింది భాగంలో తీవ్రంగా గాయమైందని తెలిపారు. బ్యాంకు యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు

## జల్లి గ్రామంలో పాన్ షాపు లో చోరీ...!

చెన్నారావుపేట జూన్ 30 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో చోరీ జరిగిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన ఎలకంటి కృష్ణకు చెందిన పాన్ షాపులో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి గడ్డపారతో షాపు డోర్ ను పగులగొట్టి లోనికి చొరబడి కూల్ డ్రింక్స్, బిస్కెట్ ప్యాకెట్లు, ఇతర తినుబండారాలు రూ.7 వేల విలువచేసే వస్తువులను అపహరించుకుపోయారు. ఆదివారం వచ్చి చూసేసరికి చోరీ జరిగినట్లు గమనించి షాపు యజమాని ఎలకంటి కృష్ణ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.



# చెన్నారావుపేట సీనియర్ సిటిజన్ క్లబ్ ఏర్పాటు



చెన్నారావుపేట జూన్ 30 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేటలో సీనియర్ సిటిజన్ క్లబ్ ను ఆదివారం ఏర్పాటు చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జాగృతి పాఠశాలలో సీనియర్ సిటిజన్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈగ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా వరంగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ములుక సాంబయ్య, ఉపాధ్యక్షులుగా కాసుల నరసింహ చారి, అడుప సత్తయ్య, తాళ్లపల్లి కొమ్మాలు, కోశాధికారిగా వరంగంటి కుమార స్వామి, సంయుక్త కార్యదర్శులుగా ముత్యం సాంబయ్య, గట్ల కిష్ట, ప్రచార కార్యదర్శిగా కేతిడి సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ధోనికల వీరయ్య, కంది నారాయణ రెడ్డి, ఉపేంద్ర చారి, రాధారపు ప్రతాపరెడ్డి, కోరె కట్టయ్య, ముఖ్య సలహాదారులుగా పత్తి సంజీవరెడ్డి, సిద్ధ కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

### అడ్డగోలుగా ఫీజుల వసూలు

### పాఠశాలలోనే యూనిఫామ్లు, పుస్తకాల విక్రయం

### విద్యా హక్కు చట్టానికి తూట్లు

### లబోదిబోమంటున్న తల్లిదండ్రులు

### ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు

వెంకటాపురం నూగూరు జూన్ 30సూర్య మెజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతున్నది. ఫక్తు వ్యాపార ధోరణితో యాజమాన్యాలు వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందనిద్రాక్షగా మారుతున్నది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ పాఠశాలలోకార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులను వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూ లంగా మార్చుకుంటున్నారు. పాఠశాల, కళాశాలల్లో ఫీజులకుతోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్బుక్లు, బస్సు ఫీజులంటూ వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారు.

#### ఫీజులతోపాటు పుస్తకాల రేట్ల పెంపు

గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి. దీనికితోడు పుస్తకాలు, నోటు



పుస్తకాల రేట్లు 20 శాతం పెరగడం తల్లిదండ్రులకు అదనపు భారంగా మారింది. మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల కోసం డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ప్రతి ఏడాది ప్రైవేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. మండలకేంద్రంలోని ఒక పాఠశాల నిర్వాహకులు వసతులు లేకున్నా భవనాన్ని లీజ్కు తీసుకొని నిర్వహిస్తున్నారు. ఒకటి రెండు ర్యాంక్లు వస్తేనే మండల వ్యాప్తంగా మార్మోగేలా ప్రచారం చేయడం గమనార్హం. ఫెయిల్ అయిన వారి గురించి మాత్రం ఎక్కడా ప్రస్తావించడంలేదు. అసలు ఆ కళాశాలలో ఎంతమంది చదువుతున్నారో తెలియని పరిస్థితి. చదువు చెప్పే అధ్యాపకులకు అర్హత ఉందోలేదో కూడా ఎవరికీ తెలియదు.

#### వసతుల పేరిట దోపిడీ

ఈ విద్యా సంవత్సరం మండలంలో కొత్తగా పాఠశాలలు పుట్టుకువచ్చాయి. అర్హత లేని వారు విద్యా సంస్థలను నడుపుతూ.. నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితిలో ఫీజులను చెల్లిస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రైవేట్, పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకి పాల్పడుతున్నాయి. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల ఫీజులే రూ. 20వేల 30, వేలువరకు ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు నోట్ పుస్తకాలు, డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు.

#### పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, డ్రెస్లను విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. హోల్సేల్ రేట్లకు పుస్తకాలు, నోట్పుస్తకాలను కొనుగోలు చేస్తున్న పాఠశాలలు వాటిని ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు.గత విద్యాసంవత్సరం ఒక్కో తరగతికి రూ. రెండు వేల నుంచి మూడు వేలు ఉన్న పుస్తకాల ధరలు ఈ విద్యాసంవత్సరం రూ. 5వేల నుంచి రూ. ఆరు వేల వరకు పెరిగాయి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. నోటీసు బోర్డులపై పాఠశాల ఫీజుతో పాటు పరీక్ష ఫీజును ప్రదర్శించాల్సి ఉన్నా అది అమలుకావడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలలు అమలుచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాతూరు పోచమ్మ గుడి పునర్నిర్మాణ పనులు ప్రారంభం



### ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

స్టేషన్ ఘనపూర్, జూన్ 30,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జఫర్గఢ్ మండల కేంద్రంలోని పాతూరు పోచమ్మ గుడి పునర్నిర్మాణం కోసం ఆలయాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య గుడి నిర్మాణ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లయ్య మాట్లాడుతూ పురాతన పోచమ్మ గుడి శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందన్నారు. ఆతల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుతూ ఆస్థానంలో గుడిని పునర్మించాలనే సంకల్పంతో భక్తులందరి సమక్షంలో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన రాజపుత్రులు (బొందిలి)కులస్తులు అధిక మొత్తంలో నిధులు దానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య, గౌరవాధ్యక్షులు అన్నెబోయిన బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కన్నా సోమశేఖర్,కోశాధికారి జ్యోతి యాకయ్య, బజ్జూరి యుగంధర్, దాంశెట్టి సోమన్న, సోషల్ మీడియా ఇన్చార్జ బైరి రవి , కమిటీ సభ్యులు రంజిత్ సింగ్, విజయ్ గౌడ్ ,మొగిలి పాక



నరసింగం, నంచర్లా యాదగిరి, కుల్ల మోహన్ రావు, ఇల్లందుల మొగిలి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తొర్రూర్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలే ము ఖ్యం గా తొర్రూరు మెడికల్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్, ఏపీఎమ్ఓ, అంగన్వాడి డిపార్ట్మెంట్ లతో కలిపి గ్రామ గ్రామాన మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తున్నామని తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వాలా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ 500 డెంగు కేసులు వచ్చాయని అన్నారు. వర్షాకాలంలో వచ్చే డెంగు మలేరియా, ఫ్యూవర్ అతిసార వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గ్రామ గ్రామాన మెడికల్ క్యాంపుల ద్వారా అవగాహన కల్పిస్తూ మలేరియా డెంగు టెస్టులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా దోమలు ఎక్కువగా పెరగడం వలన ఇంటి ముందు నీటి నిల్వలు ఉండకుండా ఎప్పుడు అవసరం ఉంటే అప్పటికప్పుడే నీటిని విరివిగా వాడుకోవాలని అన్నారు. ఇప్పుడు వచ్చే కేసులన్నీ డెంగు మలేరియా, ఫ్యూవర్ అతిసార వ్యాధికి సంబంధించిన కేసులేనని, ఇవి అధికంగా ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలంతా త్రాగునీరు కాచి చల్లార్చి వడపోసినన నీటిని వాడుకోవాలని కోరారు. ఈ నెలలోనే 22 పాముకాటు, 31 తేలుకాటు, 156 కుక్క కాటు కేసులు వచ్చాయని తెలిపారు. గ్రామ గ్రామాన సర్వేలు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు

## సీఎం చిత్రపటానికి పాలభిషేకం



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.టెక్స్ టైల్ పార్క్ లో పంట భూమిని కోల్పోయిన రైతులకు ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తానని హామీ ఇవ్వడంతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే రేవూరి అభిమానులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!



చెన్నారావుపేట జూన్ 30 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 1997- 98 వ సంవత్సరంలో చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సాంబయ్య, జనార్ధన్, కృష్ణమూర్తి, దేవేందర్, పూర్వ విద్యార్థులు మహమ్మద్ అంకూస్, కోరె మల్లయ్య, విజేందర్, అనిల్, సతీష్, బిక్షపతి, భాస్కర్, రవి, రాజలింగం, పాషా, రవి, ఆకూర్, అనురాధ, మంజుల, కవిత, సునీత, స్వరూప శోభ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సవాల్ చేస్తున్న....
# గెలిచి ఏడు నెలలైనా ఒక్క రూపాయి నగరానికి తీసుక వచ్చారా



హనుమకొండ సూర్య ప్రతినిధి జూన్ 30, మేజర్ న్యూస్ : బహిరంగ సవాల్ చేస్తున్న గెలిచి ఏడు నెలలు అయినా ఒక్క రూపాయి నగరానికి తీసుక రాలేదని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ చేశారు. ఆదివారం బాల సముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్ల తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అజంజాహి మిల్లును కాంగ్రెస్ మూసి వేస్తే టిడిపి ప్రభుత్వం ఆ మిల్లులోని మిషీన్స్‌ను కుడా అమ్ము కుందని చెప్పారు. కానీ కేసీఆర్ దేశంలోనే అతి పెద్ద టెక్స్ టైల్ పార్కును ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేశారని తెలిపారు. 2100 పడకలతో వరంగల్ లో 24 అంతస్థుల సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ని కేసీఆర్ నిర్మించ తలపెడితే సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఐదు నిమిషాలు చూసి అక్కడ పని చేస్తున్న కాంట్రాక్టర్ల ను బెదిరించడం లాంటి పనులు చేశారని చెప్పారు. 2020 సంవత్సరంలో నగరం అతలాకుతలం అయితే కేటీఆర్ స్పందించి 25 కోట్లు ఇచ్చారని, అదే విధంగా పలు కాలనీలు వరదల్లో మునుగుతుంటే 75 కోట్లు నిధులు కేటాయించి ముంపు సమస్యను పరిష్కరించారని తెలిపారు.

**ఎమ్మెల్యేలు డ్రామాలు ఆపి స్మార్ట్ సిటి ఫండ్ పై దృష్టి పెట్టాలి : చల్లా**

స్టార్ట్ సిటి ఫండ్ పై గెలిచి 6 నెలలు అవుతున్నా ఒక్క రివ్యూ మీటింగ్ కూడా వరంగల్ లో పెట్టలేదని ఎమ్మెల్యేలు డ్రామాలు ఆపి స్మార్ట్ సిటి ఫండ్ పై దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. టెక్స్ టైల్ పార్కు కోసం ఆనాడు 1300 ఎకరాలు భూ సేకరణ చేశామని 2022లో కేంద్రం 500 కోట్లు పిఎం మిత్ర పథకం క్రింది ఇస్తామని అన్నారని ఆ డబ్బులు మా హయాంలో నే మంజూరు అయ్యాయని కానీ విడుదల కాలేదని చెప్పారు. వెంటనే అట్టి డబ్బులు విడుదల కు




కృషి చేయాలన్నారు. పాపం నిన్న పరకాల ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నాడో తెలియదు ఏ పేపర్ లో చూసినా కనిపించలేదని ఎద్దేవ చేశారు. రైతులకు వారి పిల్ల లకు మొదటి ప్రాధాన్యత క్రింద ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**సీఎం పర్యటన వల్ల వరంగల్‌కి ఒరిగింది ఏమి లేదు : పెద్ది**

సీఎం పర్యటనన వల్ల వరంగల్ కి ఒరిగింది ఏమి లేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సీఎం పని తీరు పట్ల వాళ్ల ఎమ్మెల్యేలకే విశ్వాసం తగ్గిందని 38 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని తెలిపారు. సీఎం పర్యటన వల్ల 3 కోట్ల ప్రజాధనం వృధా అయిందని సాగునీటి ప్రాజెక్ట్ లపై చర్చ , వరంగల్ జిల్లా పై సమగ్ర రివ్యూ మిటింగ్స్ ఇప్పటికి జరగలేదని తెలిపారు. ఇక్కడి ఎమ్మెల్యేలు గాలికి తిరుగుతున్నారని అన్నారు. సమావేశంలో మర్రి యాదవ రెడ్డి , హనుమకొండ జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గానికి ఒక గుర్తింపు వచ్చేలా సీఎం పర్యటన

పరకాల ,జూన్ 30, మేజర్ న్యూస్: పరకాల నియోజక వర్గానికి ఒక గుర్తింపు వచ్చేలా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సాగిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి వరంగల్ కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టెక్స్టైల్ పార్కును కూడా సందర్శించాలని కోరిన వెంటనే అంగీకరించి టెక్స్టైల్ పార్కు కు వచ్చి పనుల పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్కులో లో ఎంతమంది రైతులు భూమిని కోల్పోయారని, దానికి అనుగుణంగా నష్ట పరిహారం అందనివారు ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారని నష్టపరిహారం అందనివారికి వెంటనే పరిహారం అందేల చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వర్షాలతో టెక్స్టైల్ పార్కు మునిగిపోయిందని వివరించగా అలాంటి సమస్య మళ్లీ తలెత్తకుండా అందులోనే సుమారు 5 నుండి 10 ఎకరాల భూమిని పాండ్ నిర్మించుటకు కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎటువంటి నష్టం జరగకుండా ఉండాలంటే వరదల వల్ల వచ్చే నీరు వృథా కాకుండా పాండా నిర్మిస్తే అటు రైతులకు, ఇటు టెక్స్టైల్ పార్కుకు ఉపయోగ పడేలా ఉంటుందని అందుకుపూర్తి అంచనా విలువ సంబందిత అధికారులకు అందజే యాలని సీఎం సూచించారని తెలిపారు. వస్త్ర పరిశ్రమలకు భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలని, భూ నిర్వాసితులకు 5 లక్షల చొప్పున వెచ్చించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి విద్యుత్, తాగునీరు, రోడ్లు ,డ్రైనేజీ తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారని, టెక్స్టైల్ పార్కు ప్రాంతం ఒక మోడల్ గ్రామంగా తీర్చదిద్ది అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి, పట్టణ వాతావరణాన్ని కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు కొత్తగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి, పార్కు కోసం భూములు ఇచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు



కల్పిస్తామని కంపెనీ యజమాన్యానికి తాను హామీ ఇచ్చానని అన్నారు. స్థానికులకే 80 శాతము ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరానని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కు అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలతో అధికారులు నివేదికను సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు మంజూరు చేసి సహకరిస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.